www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 2 డిసెంబర్ 2023





తుపానును ఎదుర్కొనేందుకు అప్రమత్తం

ప్రజాశక్తి -నెల్లూరు :జిల్లాలో ఈనెల 3,4,5 తేదీల్లో భారత వాతావరణ శాఖ తుపాన్ హెచ్చరిక ఇచ్చిన నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్త ంగా ఉండాలని ,ఎలాంటి పరిస్థితి నైనా ఎదుర్కొ వడానికి సంసిద్ధంగా ఉండా లని కలెక్టర్ ఎం హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం క్యాంపు కార్యాలయం నుంచి తుపాన్ హెచ్చరికల పై అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు ఈనెల 3,4,5 తేదీల్లో తుపాన్ ముప్పు పొంచి ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులందరూ ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా అన్ని ముం దస్తు చర్యలు సకాలంలో చేపట్టాలని ఆదేశించారు. తుపాను ఎదుర్కొనేందుకు సమాయత్తం కావాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, కూర్మనాథ్, మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్, ఆర్డీఓలు, అధికారులు పాల్గొన్నారు.



కలెక్టర్ హరినారాయణన్

ఏం కొనాలి..ఏం తినాలి..!

కేజీ కందిపప్పు రూ.198
..కూరగాయలు తగ్గేదేలా
..నిత్యావసర ధరల మంటలు
..సామాన్యుడికి ఆర్థిక ఇబ్బందులు

ప్రభుత్వం అనేక పథకాల పేరుతో ప్రజలకు అనేక సాయం చేస్తుందని ప్రచారం చేసుకుం టుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరల నియం త్రణలో పూర్తిగా విఫలమ వుతున్నాయి. ఒకటి కాదు, పది కాదు. ఏడాది తరబడి నిత్యావసర ధరలు సామాన్యు లకు పెను భారంగా మారు తున్నాయి. పప్పుల ధరలు కొండెక్కు తున్నాయి. టమోట ఒకసారి, ఉల్లిగడ్డలు మరో సారి అందుబాటులో లేకుండా పోతున్నాయి. ఉప్పు, పప్పులు, సాధారణంగా వాడుకొనే అన్ని వస్తువుల ధరలు ఒక్క రోజు ప్రజలకు సాధారణ ధరలకు అందడం లేదు. ధరల నియంత రణకు బడ్జెట్‌లో నిధులు కేటా యిస్తున్నా, ధరలు అందు పులో పెట్టడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుం టుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి.





ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

సామాన్య ప్రజలను నిత్యా వసర ధరలు కన్నీళ్లు తెప్పి స్తున్నాయి. రోజు వారి కూలీలు, చిన్న చిన్న ఉద్యోగస్తులు పొట్ట కూచారం తీసుకోడానికి అవసరమైన పప్పుదినుసులు, కూరగాయలు కొని, తినే పరిస్థితులు కనిపించడం లేదు. పెట్రోల్, డీజిల్ ప్రభావం ఓ వైపు, ఇతర అంశాలు కలిసి ఇబ్బందులు గురి చేస్తున్నాయి. బిజెపి అధికారం లోకి రాక ముందు డీజిల్, పెట్రోల్ రూ.60-65 మధ్యలో ఉండేది. ఇప్పుడు పెట్రోల్ రూ.112, డీజిల్ రూ.100 చేరింది. కరోనా సమయంలో ప్రతి రోజూ పెట్రోల్ ధరలు పెంచారు. 50 సార్లు ధరలు పెరిగాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. క్రూడాయిల్ ధరలు తగ్గిన తరువాత తగ్గుతాయని చెప్పి నా ఇప్పటి వరకు అలాంటి ప్రయత్నాలు ఏమీ చేయలేదు. ఇదే సమయంలో సర్దుబాట్ల పేరుతో అన్ని రకాల ధరలు ఆకాశాన్నం టుతు న్నాయి. రోజు కూలీలు, చిన్న చిన్న ఉద్యోగుల ఒకప్పుడు తమ జీతంలోని 25 శాతంతో నెలవారి ఇంటి సామగ్రి తెచ్చుకునే పరిస్థితులుండేవి. ఇప్పుడు తమ నెల జీతంలో 50 శాతం నిత్యావసర వస్తువుల కొనుగోలు కోసమే ఖర్చు చేయాల్సి వస్తుంది. ఆర్థికంగా బలంగా ఉన్న వ్యక్తులకు ఇబ్బందులు లేకపోయినా సామాన్య, మధ్య తరగతి ప్రజలకు మాత్రం ఆర్థిక ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. పౌష్టికాహారం తీసుకోవాలని పదేపదే ప్రకటనలు చేసే ప్రభుత్వం ధరల నియంత్రణ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తుంది. బడా కంపెనీలు తమ ఉత్పత్తులపైనా భారీగా ధరలు పెంచుతున్నాయి. దీనిని ప్రభుత్వ విధానాలే కారణంగా చెబుతు న్నారు... పెరిగిన ధరలకు ఆయా వస్తువులు లేకుండా వంటకాలు చేసు కోడానికి అలవాటు పడుతున్నారు.

కేజీ కందిపప్పు రూ.198

ప్రజలు నిత్యావసర ధరల విష యంలో మౌనంగా రోదిస్తున్నారు. ఎప్పుడో ఒకసారి ధరలు పెరగడం పరి పాటి. ఇటీవల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు కారణంగా ఏడాది పొడవునా ధరలు నియంత్రణ లేకుండా పోతున్నాయి. ఫలితంగా ధరలు తగ్గుముఖం పట్టడం లేదు. గతంలో కేజీ రెండెం కలు మాత్రమే ఉన్న ధరలు ప్రస్తుతం మూడంకెలు తగ్గడం లేదు. ఇప్పుడు మార్కెట్‌లో ప్రస్తుతం కందిపప్పు కేజీ రూ.198, చింతపండు రూ.180, తెల్లగడ్డలు రూ.200, ఎండుమిరప రూ.250 నుంచి రూ.300, మినపప్పు రూ.120, వేరుశనగ పప్పు రూ.145, శెనగలు రూ.100 కూరగాయల ధరలు తామేమి తక్కువ కాదంటున్నాయి. ఉల్లిపా యలు కేజీ రూ.70 వరకు ఉంది. ఒకప్పుడు కేజీ రూ.20 -30 పలికే ధరలు ఇప్పుడు పావు కిలో రూ.25 నుంచి రూ.30 పలుకుతున్నాయి. కేజీల లెక్కల ధరలు చెప్పడం లేదు. నిత్యం పెరుగుతోన్న , నిత్యావసర ధరలు సామాన్య ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ప్రభుత్వాలు ధరల నియంతరణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులను అరెస్టు చేయడం అమానుషం

-సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకొనే క్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలో చేపట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేసే ప్రయత్నంలో విద్యార్థులను అరెస్టు చేయడం అమానుషమని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కరించుకోవాలన్న ఆలోచనతో విద్యార్థులు కలెక్టరేట్‌కు వచ్చారన్నారు. ఈ క్రమంలో పోలీసులకు విద్యార్థులకు తోపులాటలు చోటు చేసుకోవడం, ఇటీవల కురిసిన వర్షా కారణంగా కలెక్టర్ కార్యాలయం ప్రధాన గేటు వద్ద ఉన్న విద్యార్థులు అదుపు తప్పి పడిపోయినా వదిలి పెట్టకుండా వారిని రోడ్డుపైనే లాక్కుంటూ వెళ్లి పోలీసు వాహనం ఎక్కించడం దుర్మార్గమన్నారు. పోలీసు చర్యలను సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామని, విద్యార్థుల సమస్య పరిష్కారానికి ఎస్‌ఎఫ్‌ఐ చేస్తున్న పోరాటానికి సిపిఎం సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు.

కార్తీక మాస లక్ష దీపోత్సవాలు

ప్రజాశక్తి-నెల్లూరు:గత ఎనిమిది సంవత్సరాలుగా కార్తీక మాసంలో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్తీక మాస లక్ష దీపోత్సవ వేడుకలు శుక్రవారం నగరంలోని విఆర్‌సి క్రీడా మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. రాజ్యసభ సభ్యులు, వైసిపి జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిటిడి ఢిల్లీ స్థానిక సలహా మండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిఆధ్వర్యంలో కమిటీ సభ్యులు గణపతి పూజతో దీపోత్సవాలు ప్రారంభించారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిటిడి ఢిల్లీ స్థానిక సలహా మండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులకు అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మండపం వద్ద గో పూజ నిర్వహించారు. ప్రతి ఏడాది ఒక్కో విశేషంతో దీపోత్సవాలు చేస్తున్నట్లు చెప్పారు.కార్యక్రమానికి వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించామని, దీపం, పూలు, ప్రమిదలు సహా అన్ని వస్తువులు ఉచితంగా అందజేస్తున్నామన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, కాటంరెడ్డి రవీంద్ర రెడ్డి, కార్తీక మాస లక్ష దీపోత్సవ కమిటీ సభ్యులు కంజర్ల భాస్కర శర్మ, ఆమంచర్ల వెంకట ప్రభాకర్, గంధం సునీల్ కుమార్, ఆశం విజయసారథి, ఇతర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కదం తొక్కిన విద్యార్థులు

..-పోలీసులకు, ఎస్‌ఎఫ్‌ఐ నేతల మధ్య తోపులాట
..-23 మందిని అరెస్టు చేసిన పోలీసులు



ఎస్‌ఎఫ్‌ఐ నాయకులను పోలీసులు లాక్కెళుతున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు కలెక్టర్ కార్యాలయంలోకి చొచ్చుకొని వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకోవడంతో విద్యార్థులకు పోలీసులకు మధ్య తోపులాటలు చోటు చేసుకున్నాయి. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో గాంధీబొమ్మ నుంచి కలెక్టరేట్ వరకు విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహించారు. కలెక్టరేట్ లోపలకు ఎట్టి పరిస్థితుల్లో విద్యార్థులను వెళ్లనివ్వకుండా అడ్డుకొనేందుకు మహబూబ్‌ఖాన్ పార్కు సమీపంలోని కలెక్టరేట్ ద్వారం వద్ద పోలీసులు భారీ స్థాయిలో మోహరించారు. ఈ విషయాన్ని పసిగట్టిన విద్యార్థులు తమ ప్రదర్శనను కలెక్టరేట్ ప్రధాన గేటు వైపునకు మళ్లించారు. ప్రధాన గేటు వద్దకు విద్యార్థులు చేరుకోనే సమయానికి ఆ ప్రదేశానికి చేరుకొనేందుకు పోలీసులు పరుగులు తీశారు. ఎట్టికేలకు విద్యార్థులను కలెక్టరేట్‌లోని వెళ్లనీయ్యకుండా అడ్డుకున్నారు. విద్యార్థులు కలెక్టరేట్ గేటు వద్ద నినాదాలు చేసి పోలీసులను మభ్యపెట్టేందుకు విశ్వప్రయత్నాలు చేశారు. కొద్ది సమయం తరువాత విద్యార్థులు ఒక్కసారిగా కలెక్టరేట్ లోపలికి వెళ్లేందుకు గేటు ఎక్కేందుకు కొంత మంది ప్రయత్నించగా, మరి కొంత మంది కలెక్టర్ కార్యాలయం రెండవ గేటు వైపు నుంచి వెళ్లేందుకు పరుగులు తీశారు. విద్యార్థులు చేసిన ప్రతి ప్రయత్నాన్ని భగ్నం చేయడంలో పోలీసులు సఫలం అయ్యారు. ఈ సమయంలో కలెక్టరేట్ ఎదుట ఉన్న బురదలో విద్యార్థులు పడిపోవడంతో కొంత మందికి గాయాలయ్యాయి. ఈ క్రమంలో సుమారుగా 23 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర ఏళ్లు పూర్తి కావస్తుందని, ఈ నేపథ్యంలో వైసిపి ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేసిన పాపాన పోలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అమ్మఒడి పథకం, విద్యాదీవెన, విద్యార్థుల వసతి బకాయిలు లక్షా డెబ్బైనాలుగు వేల కోట్ల రూపాయలు ఉన్నాయని వాటిని ప్రభుత్వం ఇప్పటి వరకు ఎందుకు అందజేయలేకపోయిందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ప్రకటించిన పథకాలకు సంబంధించిన నగదు జమ చేసేందుకు బ్యాంకుల్లో జాయింట్ అకౌంట్ ఏర్పాటు చేసుకోవాలని చెప్పడం చూస్తే ఈ బకాయిలను పూర్తిగా ప్రభుత్వం ఎగవేత వేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు అనుమానం వస్తుందన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు కనీస వసతులు కల్పించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. గురుకుల పాఠశాలలో ఖాళీలలను భర్తీ చేయాలని, వార్డెన్ పోస్టులు బర్తీ చేయాలన్నారు.పిజి విద్యార్థులకు ఫీజ్ రీయింబర్సుమెంట్‌ను రద్దు చేసింది. ఈ వైసిపి ప్రభుత్వ పాలనలోనే కాదా అని ప్రశ్నించారు. జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల లేకపోవడం సిగ్గు చేటన్నారు.ఇంతటి సమస్య ఉంటే అధికార పార్టీకి చెందిన శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు చట్ట సభల్లో మాట్లాడకపోవడం దారుణమన్నారు. విఆర్ విద్యాసంస్థలను మూసివేసిన ఘనత ఈ వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఇదిలా ఉంటే జిల్లా వ్యాప్తంగా 3వేల400 పాఠశాలలను ఇతర పాఠశాలల్లోకి కలిపేసి పాఠశాల వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు.మెడికల్ సీట్లును నేషనల్ మెడికల్ కౌన్సిల్ పేరుతో సగానికి పైగా విక్రయించుకొనే విధంగా నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో పలువురు ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి సంఘం నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బందికి సెలవులు రద్దు

ప్రజాశక్తి-నెల్లూరు:

ఆగ్నేయ బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా రూపాం తరం చెంది,నేటికి తీవ్ర వాయుగుండం గా మారి రేపటికి తుపానుగా మారే అవకాశాలు ఉన్నాయని, డిసెంబర్ 4వ తేది కావలి దగ్గర తీరం దాటుతుందని వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలోని విద్యుత్ సిబ్బంది ప్రతి ఒక్కరిని నిర్దేశించిన హెడ్ క్వార్టర్ లోనే ఉండాలని ఎస్ఈ ఆదేశాలు జారీ చేశారు.శుక్రవారం విద్యుత్ భవన్ లో జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ వి.విజయన్ జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్,అసిస్టెంట్ ఇంజనీర్స్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ ,జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్ తో అత్యవసరంగా టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్.ఈ.విజయన్ విద్యుత్తు శాఖ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం వాయుగుండం గా మారిందని రేపటికి తీవ్ర వాయుగుండం గా మారి ఎల్లుండికి తుపానుగా మారే అవకాశాలు ఉన్నాయి. డిసెంబర్ 4వ తేది కావలి దగ్గర తీరం దాటుతుందని వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో కలెక్టర్ , దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ల విద్యుత్తు శాఖ సిబ్బంది నిర్దేశించిన హెడ్‌క్వార్టర్‌లో ఉండాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ నేపథ్యంలో సిబ్బందికి సెలవులను రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేశామన్నారు. తడిచేత్తో విద్యుత్ పరికరాలను తాక వద్దని ఎక్కడైనా పోల్స్ పడినా విద్యుత్ లైన్స్ తెగిపడినా మీ దృష్టికొస్తే సంబంధిత అధికారికి తెలియజేయాలి. తడిచేత్తో ఇంటిలో ఉన్న స్విచ్ బోర్డులను కూడా ముట్టుకోవద్దని హెచ్చరించారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు టిఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా, ఎన్.ఎస్.ఎస్ ఒకటి , రెండో యూనిట్లు, రెడ్ రిబ్బన్ క్లబ్ , జంతు శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణపై అవగాహన సదస్సు , ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరం లెట్ ద కమ్యూనిటీస్ లీడ్ అనే ఇతివృత్తంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎయిడ్స్ పై అవగాహన సదస్సులను ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తోంది. కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎయిడ్స్ నిర్మూలన స్థితి ఎలా ఉంది, కౌమార దశ బాల బాలికలకు ఎయిడ్స్ గురించి అవగాహన ఎందుకు ఉండాలి,



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఎయిడ్స్ నిర్మూలనలో యువత పాత్ర, ఎయిడ్స్ నియంత్రణపై ప్రతి ఒక్కరికీ వ్యక్తిగతంగా ఎలాంటి అవగాహన ఉండాలి వంటి అంశాలపై వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర, డాక్టర్ పి.రాజగోపాల్ బాబు, కోటపాటి నరేష్ రాజా, డాక్టర్ చీరాల శంకర రావు, డాక్టర్ ఐ.అనూష, డాక్టర్ షేక్ షానాజ్ బేగం, డాక్టర్ తిరుపతి స్వామి, ఇతర అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

టిఆర్ఆర్ జూనియర్ కాలేజీలో కందుకూరు టిఆర్ఆర్ జూనియర్ కాలేజీలో అంతర్జాతీయ ఎయిడ్స్ డే దినోత్సవం గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన ఏర్పరచి అనంతరం ర్యాలీని నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కదిరి నాగేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఓరుగంటి వెంకటేశ్వరరావు, కళాశాల పిడి తోటెంపుడి మాట్లాడారు. గణిత అధ్యాపకులు బివికాశిరత్నం గారు అధ్యాపకులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు కషి చేయాలని కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి యన్ విజయబాబు చెప్పాడు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కందుకూరు ఐసిడిఎస్ ఆఫీసులో మండల న్యాయ సేవాధికార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది .సీనియర్ సివిల్ జడ్జి ఎన్ విజయబాబు మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కోటయ్య, ఐసిడిఎస్ సిడిపిఓ, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడ్లూరు:ఎయిడ్స్ వ్యాధి నివారణ కోసం వ్యాధి లక్షణాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని వైద్యాధికారి డాక్టర్ మారుతీ రావు అన్నారు. గుడ్లూరు మండలం చినలాటిరిపి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధి నివారణ పై అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మారుతీ రావు, డాక్టర్ రాహుల్ కష్ణ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు

ప్రజాశక్తి-ఉలవపాడు: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉలవపాడు జీవీఎస్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి సుధారాణి పాల్గొని మాట్లాడారు.కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ డి సుజాత, డాక్టర్ కుమార్, బి త్రినాథ్, ఎస్ హరిత, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియలో అధికారుల పాత్ర కీలకం

ప్రజాశక్తి-నెల్లూరు:ఎన్నికల ప్రక్రియలో సెక్టార్ ఆఫీసర్లు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్ల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి యం. హరి నారాయణన్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని కస్తూరిభా కళాక్షేత్రంలో 2024లో జరగనున్న సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా సెక్టార్ ఆఫీసర్లు ,సెక్టార్ పోలీస్ ఆఫీసర్లకు ఎన్నికల విధులపై ముందస్తుగా నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి యం. హరి నారాయణన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ, ఎన్నికల ప్రక్రియలో సెక్టార్ ఆఫీసర్లు , సెక్టార్ పోలీస్ ఆఫీసర్ల పాత్ర ఎంతో కీలకమని, ఎన్నికల కమీషన్ జారీచేసిన మార్గదర్శకాలను క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకొని వారికి కేటాయించిన ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. తొలుత తెలుగు గంగ స్పెషల్ కలెక్టర్ టి. బాపిరెడ్డి, ఎన్నికల ప్రక్రియపై, పోలింగ్ కు ముందు, పోలింగ్ సందర్భంలో, పోలింగ్ తర్వాత చేయాల్సిన విధుల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సెక్టోరల్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, మున్సిపల్ కమిషనర్ వికాస్ మార్మత్, కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆర్డీఓ లు మాలోల, శీనా నాయక్, మధులత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ప్రేమ్ కుమార్, ఓబులేష్, ఎన్నికల సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీసు అధికారులు తదతరులు పాల్గొన్నారు.

‘ఆడుదాం ఆంధ్ర’ అతిపెద్ద క్రీడా మహోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అతిపెద్ద క్రీడా మహోత్సవం ‘ఆడుదాం ఆంధ్ర’ ఆటల పోటీల్లో జిల్లాలోని యువత పెద్దఎత్తున పాల్గొనాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ‘ఆడుదాం ఆంధ్ర’ కార్యక్రమంపై మంత్రి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు ఆసక్తిగల ప్రతిఒక్కరూ ఈ పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు:నగరంలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయడంతోపాటు క్రీడాకారులకు కిట్లను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేసింది.శుక్రవారం నగర డిప్యూటీ కమిషనర్‌ను డివైఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నగర్ నగర కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర లో యువకులు ఆడడానికి ఇప్పటికే సచివాలయాల పరిధిలో రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారని కానీ ఆ క్రీడాకారులు ఆటలల్లో నైపుణ్యం



వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

సంపాదించుకొనేందుకు క్రీడా మైదానాలు చూపలేదని, అదే సమయంలో కిట్లను అందజేయలేదన్నారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు తిరుపతి, జగదీష్ ,నగర సహాయక కార్యదర్శి శేఖర్, సుబ్బరాయుడు ,మణి, నాగేంద్ర ,జీవ ,మధు తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు లేని సెల్‌ఫోన్లు కొనరాదు

ప్రజాశక్తి-నెల్లూరు:సెల్‌ఫోన్లు దొంగతనం చేసి, ప్రయాణాలు చేసే సమయంలో దురదృష్టవశాత్తు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను చేజిక్కించుకున్న కొందరు తక్కువ ధరకే వాటిని సెకెండ్ హ్యాండ్ కింద అమ్మకాలు చేస్తుంటారని, వాటిని నియంత్రించే క్రమంలో ఎటువంటి ఆధారాలు లేకుండా సెల్‌ఫోన్లు విక్రయించిన వ్యక్తిపై, వాటిని కొనుగోలు చేసిన వారిపై పోలీసు కేసు నమోదు చేస్తామని ఎస్‌పి డాక్టరు కె.తిరుమలేశ్వరరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో సుమారుగా కోటీ 25 లక్షల విలువ చేసే 500 సెల్‌ఫోన్లను మొబైల్ హంట్ యాప్, సాంకేతిక సహాయంతో రికవరీ చేసి,ఆ మొబైల్స్‌ను బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి (అడ్మిన్) డి.హిమవతి,సెబ్ డిఎస్‌పి పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

నూతన అధ్యక్ష కార్యదర్శులు ఎన్నిక

ప్రజాశక్తి-కందుకూరు: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ కందుకూరు నియోజకవర్గం మహాసభ శుక్రవారం కోటారెడ్డి భవన్ నందు నిర్వహించుకోవడం జరిగింది.ఈ మహాసభలలో కందుకూరు నియోజకవర్గం అధ్యక్షుడుగా నెహెమ్యాను ,కార్యదర్శిగా రాజును ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి సాలెం రాజు మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శిగా ఎన్నుకున్నటువంటి మహాసభకు ధన్యవాదాలు తెలియజేస్తూ కందుకూరు నియోజకవర్గంలో పేద విద్యార్థుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికై అలుపెరగని పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉంటామని ఆయన తెలిపారు. నియోజకవర్గ అధ్యక్షులు నెహెమియా మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ వసతి భవనాలలో ఏర్పడినటువంటి సమస్యల పరిష్కారానికి ఉద్యమ పందాలు తయారు చేసుకుని నియోజకవర్గంలో ఉండే విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ మహాసభలో 29 మందిని సమితి సభ్యులుగా, ఆఫీస్ బేరర్స్ గా 9 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

మానసిక వికలాంగులపెళ్లి రోజు వేడుకలు

శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కలికివాయి రవీంద్రబాబు, ఆదిలక్ష్మి దంపతుల పెళ్ళి రోజు సందర్భంగా వారి కుమారుడు తేజ వర్ధన్, కుటుంబ సభ్యుల సహకారంతో కందుకూరు పట్టణం కోవూరు రోడ్డులో ఉన్న స్వర్ణ స్వయంకషి మానసిక వికలాం గుల ఆశ్రమంలో పిల్లలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవాహదయ రవ్వా శ్రీనివాసులు,దాతలు పాల్గొన్నారు.

రఘురామకృష్ణంరాజుని కలిసిన ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు:ఎంపి రఘురామకష్ణం రాజుని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో శుక్రవారం మర్యాదపూ ర్వకంగా కందుకూరు నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు కలి శారు.ఇద్దరు కొంతసేపు మాట్లాడుకున్నారు.

కల్లూరి శివకృష్ణకు పిహెచ్‌డి పురస్కారం

ప్రజాశక్తి-కందుకూరు:పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ ఛైర్మన్ కల్లూరి కోటేశ్వరరావు కుమారుడు, కోటేశ్వర థియేటర్ యజమాని కల్లూరి శివకష్ణ గుంటూరు మల్లినేని లక్ష్మయ్య ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో సిఎస్‌సి విభాగంలో అధ్యాపకుడు గా పనిచేస్తూ



సిఎస్‌సి విభాగానికి చెందిన మిషన్ లెర్నింగ్ విభాగంలో ఎలక్ట్రికల్ అనాలసిస్ అండ్ బిజినెస్ ఫర్ కాస్టింగ్ బై మిషన్ లెర్నింగ్ మెథడ్‌పై శోధన చేసినందుకు గాను ‘ శ్రీ సత్య సాయి యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మెడికల్ సైన్స్ సేహోర్’ మధ్యప్రదేశ్ యూని వర్సిటీ వారు డాక్టర్ ఇచ్చారు.

జగనన్న గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-గుడ్లూరు: మండలంలో 10 గ్రామాల్లో నిర్మిస్తున్న 144 జగనన్న గహాల సముదాయం జనవరిలోగా పూర్తి చేయాలని జిల్లా మైనింగ్ డిడి ఏ శ్రీనివాస్ కుమార్ అధికారులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో రాజ శేఖర్ రావు అధ్యక్షతన జగనన్న గహాల నిర్మాణం పై అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. జనవరిలోగా జగనన్న గహాలన్నీ పూర్తిగా నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ అధికారులు పర్యవేక్షించాలన్నారు. కార్యక్ర మంలో ఎంపీడీఓ రాజశేఖర్ రావు, ఇఒపిఆర్‌డి వై వెంకటేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

ఒంటరి మహిళపై దౌర్జన్యం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు:అర్ధరాత్రి ఇంట్లో ఉన్న ఒంటరి మహిళపై మద్యం మత్తులో దౌర్జన్యం చేసిన ఘటన. బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా వున్నాయి. మండలంలోని ఇస్కపాలెం పంచాయతీ ఖరేశ్వరపురం ప్రాంతానికి చెందిన ఒంటరి మహిళపై అదే ప్రాంతానికి చెందిన రాఖీ అనే వ్యక్తి అసభ్య పదజాలంతో దూషిస్తూ దౌర్జ న్యానికి పాల్పడ్డాడు. ఈ ఘటనతో భయ బ్రాంతులకు గురైన బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్న ట్లు పోలీసులు తెలిపారు.

జిల్లాలో హెచ్‌ఐవి తీవ్రత తగ్గుముఖం

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది, స్వచ్ఛంద సంఘాలు సంయుక్తంగా హెచ్‌ఐవి,ఎయిడ్స్ మహమ్మారిలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం ద్వారా జిల్లాలో చాలా వరకు హెచ్‌ఐవి తీవ్రత తగ్గుముఖం పట్టిందని, ఎయిడ్స్ వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం ద్వారా హెచ్‌ఐవి రహిత జిల్లాగా భావితరాలకు అందజేయవచ్చునని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టరు ఎం.పెంచలయ్య పేర్కొన్నారు. గురువారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం పర్యవేక్షణలో గాంధీ బొమ్మ సెంటర్ నుంచి టౌన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రపంచ ఆరోగ్య సంస్థ విడుదల చేసిన ‘సంఘాలను ముందుకు నడిపించనివ్వండి “ అనే నినాదంతో చేపట్టారు. ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఎం .పెంచలయ్య, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం అధికారి, డిఎల్ఓ డాక్టరు ఎస్‌కె. ఖాదర్ వలీ సంయుక్తంగా జెండాఊపి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం టౌన్ హాల్ లో జరిగిన అవగాహన కార్యక్రమానికి డిఎల్ఎస్ఎ సీనియర్ సివిల్ జడ్జి వాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్‌ఐవి కి సంబంధించిన పలు అంశాల గురించి ప్రజలకు అవగాహన కలిగించారు .జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టరు ఎం.పెంచలయ్య మాట్లాడుతూ జిల్లాలో హెచ్‌ఐవి గణనీయంగా తగ్గుముఖం పట్టిందని, ప్రజలకు మరింత అవగాహన కలిగిస్తే భావితరాలకు హెచ్‌ఐవి రహిత జిల్లాగా అందజేయ గలుగుతామన్నారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాలల సమన్వయాధికారి డాక్టరు. రమేష్ నాథ్ మాట్లాడుతూ ఎయిడ్స్‌కు సంబంధించిన అంశాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా లెప్రసి ,ఎయిడ్స్ అండ్ టిబి ఆఫీసర్ డాక్టరు ఎస్‌కె.ఖాదర్ వలీ జిల్లా హెచ్‌ఐవి గణాంకాల నివేదిక చదివి వినిపించారు. శుక్రవారం నగరంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో డిస్టిక్ సర్వేలైన్స్ అధికారి శింగంశెట్టి భాస్కర్, డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టరు ఎం.పెంచలయ్య, డిఎల్ఒ డాక్టరు షేక్ ఖాదరవల్లిలు ప్రశంసాపత్రాన్ని, మెమోంటోను అందజేశారు. ఈ సందర్భంగా శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ తాను చేస్తున్న కార్యక్రమాలపై సంతప్తిని వ్యక్తం చేస్తూ ప్రభుత్వం నుంచి ప్రశంసా పత్రం అందుకోవడం సంతోష కరంగా ఉందని, నేటి నుంచి తాను సమాజానికి సేవ చేయడమే ధ్యేయంగా చేస్తూ ప్రభుత్వ నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు.



రూ.4.9 లక్షల సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు

అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పనలో భాగంగా మండలంలోని కోవూరు గ్రామానికి చెందిన ఉండవల్లి బ్రహ్మయ్య కుటుంబానికి సిఎం సహాయనిధి ద్వారా రూ 4లక్షలు, దారుకుమల్లి బాలకోటి రెడ్డి రూ.90వేల చెక్కులను కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా కొండూరి వసంతరావు,కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంకు చెందిన ఉండువల్లి బ్రహ్మయ్య, దారుకుమల్లి బాలకోటి రెడ్డి అనారోగ్యం భారిన పడటంతో వైద్య ఖర్చులు నిమిత్తం సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కందుకూరు



శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ కష్టకాలంలో ముఖ్యమంత్రి, శాసనసభ్యులు ఆర్థిక సహాయం చేసినందుకు కతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా చర్చి వార్షికోత్సవం..

ప్రజాశక్తి–తోటపల్లిగూడూరు

ముత్తుకూరు మండలం, పైనాపురం గ్రామంలోని గుడ్ షపర్డ్ చర్చి వార్షికోత్సవం వేడుకలు శుక్రవా రం రాత్రి అంగరంగ వైభ వంగా జరిగింది. సంఘ కాపరి జాన్సన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ చర్చి వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఫెలో షిప్ చర్చ్ ఆఫ్ గాడ్ సంస్థ చైర్మన్, పాస్టర్ కుంద వరం బాబి ఇమ్మానుయేల్ హాజరయ్యారు.

చర్చి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన స్థానిక పాస్టర్ జాన్సన్ ను అభినందించారు. చ ర్చి వార్షికోత్సవ వేడుకలకు పాస్టర్లు సాల్మన్, విక్ర మ్, రాజా, రాజేష్, జాన్ మార్క్, దయాకర్, మ నోహర్, జేమ్స్, విశ్వనాథ్, జెకర్య, పగడాల సా లొమోన్, తదితరులు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా సిస్టర్ జోస్నీ కేక్ కట్ చేశారు.

2024లో గెలుపు టిడిపిదే : సోమిరెడ్డి

ప్రజాశక్తి-పొదలకూరు : ఇప్పటికిప్పుడు రాష్ట్ర ఎన్నికల జరిగిన తనకు సర్వేపల్లి 25 వేలు మెజార్టీ దాటిపోతుందని టీడీపీ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు .శుక్రవారం మండలంలోని విరువూరు గ్రామం, కాలనీలో మండల టీడీపీ- జనసైనికులతో కలిసి " బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ " కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందించారు. యద్దెల.అజయ్ రెడ్డి , ప్రసాద్ రెడ్డి ,టీ .పెంచలయ్య, పసుపులేటి ప్రసాద్, సుధాకర్ రెడ్డి, తలచీరు.మస్తాన్ బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపికి ప్రజల నుంచి విశేష ఆదరణ

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ : రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని.. 2024లో టిడిపి అఖండ మెజార్టీతో గెలిచి రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్, పల్లిపాలెం ప్రాంతాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు.

వైసిపి అరాచక పాలనకు బుద్ధి చెప్పాలి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ : రాష్ట్రంలో దళితులపై దాడులు చేస్తూ అరాచక పాలన సాగిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి దళితులందరూ ఐక్యంగా బుద్ధి చెప్పాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలోని మినీ బైపాస్ లో జిపిఆర్ కళ్యాణ మండపంలో శుక్రవారం దళితుల శంఖారావం కార్యక్రమాన్ని నిర్వహించారు.

రోడ్ల దుస్థితి చూసి సిగ్గుపడాలి

ప్రజాశక్తి నెల్లూరు సిటీ : అభివృద్ధి అంటే మాటల్లో కాదని.. చేతల్లో చూపించాలని నెల్లూరు రూరల్ పరిధిలో ఉన్న రోడ్ల దుస్థితిని చూసి సిగ్గుపడాలని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని కేశవుల నగర్, వేదాయపాలెం మెయిన్ రోడ్డు మరియు అపోలో సెంటర్ నుండి హైవే కు వెళ్ళ ఆర్అండ్ అప్రోచ్ రోడ్డు అధ్వాన్నపు స్థితిలో ఉన్నాయన్నారు.

'ఆడుదాం ఆంధ్రా'కు కిట్లు సిద్ధం

ప్రజాశక్తి-కోవూరు : మండలంలో 10వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్ర క్రీడలకు సంబంధించిన అన్ని రకాల కిట్లు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నాయి. ఇపటికే ఈ పోటీలకు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ అన్ని గ్రామ సచివాలయాల్లో ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. డిసెంబర్ 3వ తేదీలోగా ఆసక్తిగల క్రీడాకారులు తమ తమ పేర్లను, ఆయా సచివాలయాల్లో నమోదు చేసుకోవాలని ఎంపిడిఒ శ్రీహరి తెలిపారు.

ప్రజాశక్తి-కలువాయిలో : ఆడుదాం..ఆంధ్రా కార్యక్రమం రిజిస్ట్రేషన్ పై శివ సాయి కళాశాల లో విద్యార్థులకు అవగాహన మండలంలో వివిధ సచివాలయాల సందర్శన చేసిన-జిల్లా సమగ్ర శిక్ష విద్యా విషయక పర్యవేక్షణ అధికారి జి.సుధీర్ బాబు జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఉషారాణి పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ ప్రజావేదిక

ప్రజాశక్తి-కావలి రూరల్ : కావలి ఎంపిడిఒ కార్యాలయం ఆవరణంలో శుక్రవారం మండల పరిధిలోని 18 పంచాయతీలకు సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ పిడి డైరెక్టర్ పి.సుజాత, అసిస్టెంట్ పిడి డైరెక్టర్ ఎం మదుల,పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కావలి మండల పరిధిలో 16వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించినట్లు, సుమారుగా 15రోజుల నుండి సామాజిక తనిఖీ బృందం వారు మండల పరిధిలో అన్ని పంచాయతీలో ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిస్టిక్ విలేజ్ ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి, ఎంపిడిఒ ఎంవి కృష్ణమోహన్, ఎపిఒ పెంచలమ్మ, ఇసి సహానాద్, టిఎ నాయబ్ రసూల్, మండల పరిధిలోని ఫీల్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

మాగుంట సుబ్బరామిరెడ్డి వర్ధంతి



ప్రజాశక్తి-కావలి : మాగుంట సుబ్బరామ రెడ్డి స్ఫూర్తితో నెల్లూరు, ప్రకాశం జిల్లాలో రెడ్క్రాస్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని కావలి రెడ్క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ పేర్కొన్నారు. శుక్రవారం రెడ్క్రాస్ ప్రాంగణంలో మాగుంట సుబ్బరామరెడ్డి వర్ధంతిని నిర్వహించి, ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ ఆనంద్ కుమార్, కె.హరినారప రెడ్డి, జమున, మొగల్ సలీం బేగ్, షమారహీం, స్వాతి, మనీష్ పాల్గొన్నారు.

'ఎంఎస్ఆర్'లో రక్తదాన శిబిరం : పట్టణంలోని ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో ఒంగోలు మాజీ ఎంపి, ఎంఎస్ఆర్ కళాశాల వ్యవస్థాపకులు మాగుంట సుబ్బరామిరెడ్డి 28వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో పెద్దఎత్తున విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేస్తున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ కావలి హెచ్డిఎఫ్సి బ్యాంక్ వారు విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ తల్లపనేని ఉమ, అధ్యాపకులు, రెడ్క్రాస్ సిబ్బంది, హెచ్డిఎఫ్సి బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

సింహాద్రికి ఉత్తమ సేవాపురస్కారం

ప్రజాశక్తి-బిట్రగుంట : ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం సందర్భంగా శుక్రవారం నెల్లూరు టౌన్ హాల్లో జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావుకు డిఎంహెచ్ఒ డాక్టర్ పెంచలయ్య, జిల్లా ఎయిడ్స్ నోడల్ అధికారి ఎస్కె ఖాదర్వలీ ఉత్తమ సేవాపురస్కారం అందజేశారు. ఈ అవార్డు తో పాటు మొత్తం 384 అవార్డులు వచ్చాయని అందులో నేషనల్ అవార్డులు 43 రాష్ట్రస్థాయి అని, అవార్డ్లు 160 మిగిలినవి జిల్లాస్థాయి అవార్డులు అని, ఇన్ని అవార్డులు రావడం సంతోషమన్నారు.

గిరిజనులకు అన్నదానం

ప్రజాశక్తి-కావలి : ప్రకాశం జిల్లా నివాసులైన మోట.అశ్విని ఆమె భర్త మోట శ్రీనివాసులు జన్మదినం సందర్భంగా శుక్రవారం సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో బుడంగుంట గిరిజన ప్రాంతంలోని గిరిజనులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో దాత మోట అశ్విని, వారి కుమారుడు మోట.శ్రీ కుమార్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొని పేదలకు అన్నదానం చేశారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా పేదలకు ఆకలి తీర్చిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

నిత్యావసర వస్తువుల వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట : ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ముంగమూరు రోడ్డులో భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వహిస్తున్న ఎయిడ్స్ రోగుల ఆదరణ కేంద్రానికి కావలి రెడ్క్రాస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిత్యావసర వస్తువుల అందజేశారు. కావలి రెడ్క్రాస్ రక్తదాన కేంద్రం కన్వీనర్ డాక్టర్ బి రవికుమార్ మాట్లాడుతూ... ప్రముఖ వైద్యులు డాక్టర్ అల్లం శ్రీనివాసులు, రెడ్క్రాస్ ప్రతినిధులు రవిప్రకాష్, రాజశేఖర్, ప్రణీత్, పద్మావతి, డాక్టర్ సింహాద్రిరావు, భవాని పాల్గొన్నారు.

ఆర్ఎస్ఆర్ స్కూల ఆధ్వర్యంలో : బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్, రోట్రాక్ట్ విద్యార్థిని, విద్యార్థులు వరల్డ్ ఎయిడ్స్ డే పురస్కరించుకొని ఎయిడ్స్ ఆదరణ కేంద్రానికి రూ.93వేల విలువచేసే నిత్యావసరాల వితరణ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విపిన్ రెడ్డి తెలిపారు. కావలి రోట్రాక్ట్ సభ్యులైన గోపీకృష్ణ, ఏ దయేష్ రెడ్డి, ఎన్ రవికుమార్, వెంకటసుబ్బయ్య, డాక్టర్ మాల్యాద్రి రెడ్డి, ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్త ఎ కిరణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ వలంటీర్స్, రోట్రాక్ట్ వలంటీర్స్ పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని 43 అంగన్వాడీ కేంద్రాల్లో నాడు-నేడు రెండవ దశ కింద 138 లక్షల నిధులతో మరమ్మతులను మంజూరు అయ్యాయని వీటికి సంబంధించిన పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పక ఉండాలని ఎంపిడిఒ శ్రీహరి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం మండలంలోని అన్ని సచివాలయాలకు సంబంధించిన ఇంజనీరింగ్ అసిస్టెంట ఐసిడిఎస్ సూపర్వైజర్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఏఇఇ-2 వై.చెంచులక్ష్మమ్మ, ఎసిఎసిఎ ఏఇ ప్రవీణ్, పలు సూచనలు చేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధిక, ప్రసన్నలక్ష్మి, ప్రమీల ఉన్నారు.

ఎంపిడిఒగా జ్యోతి బాధ్యతలు

ప్రజాశక్తి-అల్లూరు : నూతన ఎంపిడిఒగా వల్లపనేని జ్యోతి శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. నూతన ఎంపిడిఒ వల్లపనేని జ్యోతి మండల పరిషత్ అధికారులు, సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు, అభినందనలు తెలిపారు. కార్యాలయ సిబ్బంది ఎఒ వెంకటేశ్వర్లు, వి.నాగరాజు, ఎస్.రాధిక, గోపి, పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్, సచివాలయం వెల్ఫేర్ నాగేశ్వర్రావు, సిబ్బంది పాల్గొన్నారు.

'దళిత శంఖారావం'కు తరలిన నేతలు

ప్రజాశక్తి-కావలి : నెల్లూరులోని మినీ బైపాస్ రోడ్డులోని జిపిఆర్ కళ్యాణ మండపంలో జరిగిన "దళితశంఖారావం" కార్యక్రమానికి కావలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం కావలి నియోజకవర్గంలోని టిడిపి ఎస్సిసెల్ నాయకులు అధిక సంఖ్యలో బయలుదేరారు. కావలి నియోజకవర్గ ఎస్.సి. సెల్ నాయకులు దేవకుమార్, సూర్య ప్రకాష్ రావు, బొల్లా వేణు, కత్తి ఆశ్వీదకుమార్, జ్యోతి బాబురావు, కిరణ్, వెంకట సునీల్, శ్రీనివాసులు, సురేంద్ర, కల్లూరు అశ్విని, తదితరులు నాయకత్వం వహించారు.

ఉపాధ్యాయులపై ఒత్తిడిని తగ్గించాలి


మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

యుటిఎఫ్ ఉపాధ్యాయులు హక్కులను, బాధ్యతలను రెండు కళ్ళుగా భావించాలని, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి.శివప్రసాద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం, ఆత్మకూరులో యుటిఎఫ్ ఆత్మకూరు మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎం.గంగాధరమ్ అధ్యక్షత వహించారు. మండల కౌన్సిల్ ఎన్నికల పరిశీలకులుగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి.శివప్రసాద రావు, ఆడిట్ కమిటీ సభ్యులు వి.మల్లికార్జున రావు వ్యవహరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ యుటిఎఫ్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గత50 సంవత్సరాలలో సాధించిన అనేక ఘన విజయాలను పలువురు ప్రస్తావించారు. యుటిఎఫ్ ఉపాధ్యాయులు హక్కులను, బాధ్యతలను రెండు కళ్లుగా భావించాలని, అధ్యాపనం, అధ్యాపకం, సామాజిక స్పృహ యుటిఎఫ్ నినాదాలని తెలియజేశారు. యుటిఎఫ్ ఉపాధ్యాయులకు సాధించి పెట్టిన అనేక సౌకర్యాలను గురించి ప్రస్తావించారు. అదేవిధంగా ప్రభుత్వాలు ఉపాధ్యాయులపై చేస్తున్న ఒత్తిడిని, ప్రభుత్వ నిరంకుశ విధానాలను వ్యతిరేకించాలని ప్రసంగించారు. ఇటీవల కాలంలో అనేక జిల్లాల్లో అనేకమంది ఉపాధ్యాయులకు అధికారులు కక్ష పూరితంగా ఛార్జి మెమోలను, షోకాజ్ నోటీసులను ఇవ్వడం దారుణమన్నారు. చేయని తప్పులకు ఉపాధ్యాయులను బాధ్యులుగా చేసి ఇలా వ్యవహరించడం ప్రభుత్వ నిరంకుశ విధానాలకు తార్కాణమని పలువురు పేర్కొన్నారు. ఈ నిరంకుశ విధానాలను ఎదుర్కొనడానికి అవసరమైతే ఐక్య పోరాటాలను చేయాలని పేర్కొన్నారు. కార్యదర్శి నివేదికను మండల కార్యదర్శి ఎస్కె ఖాదర్ బాషా ప్రవేశపెట్టారు. మండల కోశాధికారి ఎస్కె మస్తాన్ షరీఫ్ ఆర్థిక నివేదికను వినిపించారు. తదుపరి మండల కౌన్సిల్ ఎన్నికలలో కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై ఒత్తిడి : యుటిఎఫ్


సీతారామపురంలో..

ప్రజాశక్తి - సీతారామపురం : రాష్ట్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయులపై ఒత్తిడి ఎక్కువ అవుతుందని వారిపై ఒత్తిడి తగ్గించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ నాయకులు కోరారు. ఈ మేరకు మండల యుటిఎఫ్ నూతన కౌన్సిల్ సమావేశం సీతారామపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల నూతన కార్యవర్గం ఎన్నికైంది. మండల యుటిఎఫ్ శాఖ గౌరవ అధ్యక్షులుగా గాజుల రంతూజానీ, అధ్యక్షులుగా భోగ్యం శ్రీనివాసులు, సహాయ అధ్యక్షులుగా పేరాల శ్రీనివాసులు, పిపిపి కుమారి, ప్రధాన కార్యదర్శిగా గొడ్లవీటి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ఓంకారం నరసింహారాజు, జిల్లా కౌన్సిలర్గా వెంకటేశ్వర్ రెడ్డి, అన్నంగి ప్రసాద్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి బాల రంగయ్య వ్యవహరించారు. ఈ సందర్భంగా బాల రంగయ్య మాట్లాడుతూ పిఆర్సి, డిఎ అరియర్స్, పిఎఫ్ లోన్, ఎపిజిఎల్ఐ లోన్, అరియర్స్ వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెగా డిఎస్సిని నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలని కోరారు. పిఆర్సిని ప్రకటించడం ఆలస్యమైన కారణంగా 20శాతం ఐఆర్ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎడమ తిరుపతయ్య, రాష్ట్ర కౌన్సిలర్ చంద్రశేఖర్ రెడ్డి, పిసిఎం కొండయ్య, ఆనందీశ్వరయ్య, మహేష్, సురేష్, కుటుంబ సంక్షేమ కార్యదర్శి నాయక్, బాలిరెడ్డి, బాల గురవయ్య, లక్ష్మయ్య తదితరులున్నారు.

కాకుపల్లి వద్ద బస్సు దగ్ధం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : రూరల్ మండలం కాకుపల్లి వద్ద ఓ కంపెనీకి చెందిన బస్సు శుక్రవారం దగ్ధమైంది. మండలంలోని వరకవిపూడి పంచాయతీ పరిధిలోని ఎస్ఇఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ కంపెనీకి చెందిన 40 లక్షల రూపాయల విలువైన బస్సు కంపెనీకి చెందిన ఏసి బస్సు మంటలకు ఆహుతైంది. మధ్యాహ్నం కంపెనీ నుండి ఉద్యోగులతో బయలు దేరిన ఈ బస్సు కాకుపల్లి సమీపంలోకి రాగానే బస్సులో నుంచి మంటలు వచ్చాయి. ప్రమాదం గమనించిన వెంటనే డ్రైవర్ బస్సును రోడ్డు పక్కన నిలిపేశాడు. అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు



ప్రజాశక్తి-కావలి రూరల్ : కావలి డివిజన్ పరిధిలో డిసెంబర్ 1 నుండి 15వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డివిపిఒ విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు పాటిస్తూ కావలి డివిజన్ పరిధిలోని ప్రతి మండలంలోనూ ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డివిజన్ స్థాయిలో పంచాయతీలో ఏదైనా పారిశుధ్య సమస్యలు ఉంటే ఈ కింది ఫోన్ నెంబర్లకు తెలియజేయాలని తెలిపారు.

ఆర్బికెలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి పి.సత్యవాణి పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండలంలోని చెర్లో ఎడవల్లి, రామస్వామి పల్లి, రైతు భరోసా కేంద్రాల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు భరోసా కేంద్రాల్లోని ఎరువుల లభ్యత, విత్తనాల పంపిణీని, రైతు భరోసా కేంద్రాల తనిఖీ చేశారు. ఆయా గ్రామాలలోని రైతులతో ప్రస్తుతం సాగు పోతున్న పంటలైన వరి, శనగ, సాగు పద్ధతులు విత్తన శుద్ధి సస్యరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని శనగ, విత్తనాలు సబ్సిడీపై అందజేస్తున్నామన్నారు. ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి.దేవసేనమ్మ, మండల వ్యవసాయ అధికారి కిషోర్ బాబు, గ్రామ సహాయకులు ఎస్.కె ఆయేషా, పి.ఈశ్వర్, ఎఇఒ కృష్ణవేణి, తదితరులున్నారు.

కృష్ణంపల్లిలో 'కాకర్ల' వైద్య సేవలు



ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని కృష్ణంపల్లిలోని సచివాలయం వద్ద 192వ రోజు శుక్రవారం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో ఎన్టిఆర్ సంజీవని ఆరోగ్య రథంతో అనారోగ్య సమస్యలు ఉన్న గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. 165 మందిని డాక్టర్లు వివిధ ఆరోగ్య సమస్యలు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ వైద్య శిబిరాన్ని సందర్శించి అందిస్తున్న వైద్య సేవలను గ్రామస్తుల నుండి ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు అందిస్తున్న కాకర్ల సురేష్ అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

డ్రోన్తో సీడ్బాల్స్ ప్రారంభం



ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి రేంజ్లో డ్రోన్తో సీడ్ బాల్స్ను అడవులలో అటవీశాఖ రేంజ్ అధికారి తుమ్మల ఉమామహేశ్వర రెడ్డి ప్రారంభించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గుబ్బా కోల్డ్ స్టోరేజీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద అవర్ సీడ్ అవర్ ప్లానెట్ ఒఎస్ఒపి చొరవతో విత్తనాలు ఉత్పత్తి సంస్థ సింజెంటా సహకారంతో, వినూత్నమైన డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి అటవీ నిర్మూలన డీ గ్రేడెడ్ చేయబడిన ప్రదేశాలలో సీడ్ బాల్స్ ప్రారంభించామన్నారు. ఈస్ట్ బీట్లో అటవీకరణ కార్యక్రమం జిల్లా అటవిధికారి ఆవుల చంద్రశేఖర్ ఆదేశాల మేరకు చేపట్టడం జరిందన్నారు. ఈ కార్యక్రమం కమ్యూనిటీ-ఆధారిత ప్రాజెక్ట్ సీడ్బాల్ సృష్టి ద్వారా సీతాఫలం, నేరేడు, కుంకుడు, చింత, ఉసిరి తదితర జాతులను విత్త ణికరించి గ్రామస్తులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి దోహదపడుతుందన్నారు. మొదటి విడతగా 4 బ్లాక్ల్లో సుమారు 100 హెక్టర్లలో డ్రోన్తో విత్తనాలు జల్లే కార్యక్రమం రాగల 4 రోజుల్లో చేపట్టబోతున్నామని తెలిపారు. డివైఆర్ఒ శ్రీనివాసులు, దుత్తలూరు ఎఫ్బిఒలు ఓంప్రకాష్, లక్ష్మి ప్రసన్న, వెంకటేశ్వర్లు, గూబ్బా సంస్థ అధికారులు, మారుట్ డ్రోన్ టెక్కీలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మేకపాటి రాజగోపాల్రెడ్డి

ప్రజాశక్తి-ఉదయగిరి

వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు - భూరక్ష పథకం పట్టాలను నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పంపిణీ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఆల్ ఖేర్ ఫంక్షన్ ఉదయగిరి, సీతారాంపురం మండలాలకు శాశ్వత భూహక్కు సెటిల్మెంట్ పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో యేళ్ళుగా పరిష్కారం గానీ చుక్కల భూములపై సిఎం జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. మండలంలో 245మంది రైతులను గుర్తించి 360 ఎకరాలకు శాశ్వత భూ హక్కు కల్పించి వారి కుటుంబాలకు భరోసాగా జగన్ ప్రభుత్వం నిలిచిందన్నారు. రైతు పక్షపాతిగా రైతాంగానికి పెద్దపీట వేసేది వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అందుకు నిదర్శనమే ఈ శాశ్వత భూ హక్కు కల్పించడమేనని జెడ్పిటిసి మోడీ రామాంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో

శాశ్వత భూహక్కు పట్టాలు పంపిణీ

తహశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డి, జిల్లా జెడ్పి కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, సర్పంచ్ సామ్రాజ్యం, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, జిల్లా వక్ఫ్బోర్డ్ డైరెక్టర్ ఎస్థాని, సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ ముత్తుజ హుస్సేన్, మాజీ ఎంపిటిసి ఉప్పుటూరి హరి, సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, మాజీ కన్వీనర్ మూలే సుబ్బారెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలో 20యేళ్లుగా సాగులో ఉన్న భూములకు సంబంధించిన పట్టాలను శుక్రవారం ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్రెడ్డి రైతులకు పట్టాలు అందజేశారు. ఈ మేరకు స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసి సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి పరిపాలన చేస్తున్నారని తెలిపారు. 20 యేళ్లుగా రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వారికి పట్టాలను మంజూరు చేసేందుకు జగన్మోహన్రెడ్డి కృషి చేశాడని పేర్కొన్నారు. పట్టాలు రాని వారు ఉంటే స్థానిక అధికారులను సంప్రదిస్తే అర్హులైన వారికి త్వరితగతిన పట్టాలు మంజూరు చేసేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం సిఎం జగన్మోహన్రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి గవదకట్ల వెంకటలక్ష్మమ్మ, మండల కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు, మాజీ ఎఎంసి అలీ అహ్మద్, సొసైటీ చైర్మన్ గుంటుపల్లి రామాంజనేయులు, సర్పంచ్ కొండెపోగు దిలీప్కుమార్, వైస్ ఎంపిపి చెంచల మధు, తహశీల్దారు ఎన్ మల్లికార్జున్రావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు, సచివాలయాల కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వర్లు, కోఆప్షన్ సభ్యులు జిలాని, తదితర వైసిపి నాయకులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దాదాపు 75 సంవత్సరాల కాలంలో పేదవాడికి గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు శాశ్వత భూ పంపిణీ పట్టాలు అందించారని ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాలెం అంబేద్కర్ భవన్లో శుక్రవారం అసైన్డ్మెంట్ భూములకు శాశ్వత భూహక్కు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిఎఎబి చైర్మన్ నిరంజన్ బాబు రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, బుచ్చిరెడ్డిపాలెం చైర్పర్సన్ సుప్రజా మురళి, బుచ్చి కోవూరు తాశీల్దార్లు పద్మజ, సుధీర్,. వైసిపి కన్వీనర్ చెర్లో సతీష్ రెడ్డి తదితరులున్నారు.

అధ్వాన రహదారులతో ప్రజల అవస్థలు


రోడ్డును పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలో అధ్వాన రహదారులతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, సంబంధిత అధికారులు వెంటనే రోడ్లకు మరమ్మత్తులు చేయించాలని, లేనిపక్షంలో ఉద్యమాలకు సిద్ధమవుతామని సిపిఎం పట్టణ కార్యదర్శి కొప్పోలు డేవిడ్ రాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధానీలు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎల్.ఆర్.పల్లి పార్టీ శాఖ షేక్ సంధాని ప్రజల అభ్యర్థన మేరకు పట్టణ నడిబొడ్డులో ఉన్న రోడ్డును పరిశీలించారు. రోడ్డు ఈ దృష్టిలో ఉంటే రోడ్లు భవనాల శాఖ (ఆర్అండ్బి) అధికారులు పట్టించుకోకపోవడంపై తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. గత నాలుగున్నర ఏళ్ల నుంచి మండలంలోని ప్రధాన రహదారులైన ఎల్ఆర్పల్లి, ఎల్ఐసికి దగ్గరలో మెయిన్ రోడ్డు పెద్దగుంతగా తయారై ఉండటం చూసి ఆ రోడ్డును పరిశీలించారు. వెంటనే ఆర్అండ్బి అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే రోడ్లను మరమ్మతులు చేయాలని అధికారులను కోరారు. లేనిపక్షంలో సిపిఎం ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. పట్టణంలోని బైపాస్ రోడ్డు వెళ్లే మార్గంలో పెద్దపెద్ద గుంతలుగా ఏర్పడ్డాయన్నారు. అలాగే మండలంలో నల్లపురెడ్డిపల్లి, మురుగళ్ల, గ్రామాలకు వెళ్లే రోడ్లు పెద్దపెద్ద గుంతలతో అధ్వానంగా ఉన్నాయని పాదాచారులు, ద్విచక్ర వాహనాలు ప్రమాదాల బారిన పడుతున్నాయని, సంబంధిత అధికారులు ప్రస్తుత పాలకవర్గం వెంటనే రోడ్లు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు.


మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డి

అసైన్డ్ భూములు పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-పొదలకూరు : మండలంలో ఇప్పటి వరకు 1939 కుటుంబాలకు 2910 ఎకరాల భూములను అసైన్డ్మెంట్ రూపంలో రైతులకు సంపూర్ణ హక్కులు కల్పించినట్లు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో శుక్రవారం వివిధ శాఖల అధికారుల సమక్షంలో పలు సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ వీర వసంత కుమార్, ఎంపిడిఒ నగేష్ కుమారి, ప్రజా ప్రతినిధులు, అధికారులున్నారు.

పేదల అభివృద్ధికే సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-మర్రిపాడు : రాష్ట్రంలో పేదల అభివృద్ధి కోసమే సంక్షేమ సిఎం జగన్మోహన్రెడ్డి బృహత్తరమైన పథకాలను అమలు చేస్తున్నట్లు వైసిపి నాయకులు పేర్కొన్నారు. మండలంలోని పల్లవోలు సచివాలయంలో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఇఒపిఆర్డి మస్తాన్ ఖాన్ ప్రారంభించారు. అనంతరం ఆయన సచివాలయంలో డిస్ప్లే ఏర్పాటు చేసి జగనన్న పేదల సంక్షేమమే ధ్యేయంగా అమలు చేసిన పథకాల రూపంలో లబ్ధిదారులకు, ప్రత్యక్షంగా, పరోక్షంగా అందిన నగదు వివరాలను వివరించారు. ఈ సందర్భంగా వైసిపి మండల మాజీ కన్వీనర్ శ్రీనివాసులునాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి మేనిపెస్టోలో చెప్పినవే కాకుండా ప్రజల సంక్షేమం కోసం అనేక బృహత్తరమైన కార్యక్రమాలు చేపట్టారన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, సర్పంచ్ రమాదేవి, వైసిపి నాయకులు గంగినేని రవీంద్రబాబు, చంద్ర నారాయణ స్వామి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చెవుల శ్రీనివాసులు యాదవ్, సచివాలయ నాగేశ్వరరావు, గౌస్ బాషా, పొంగూరు సుధాకర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : రాష్ట్రంలో పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఎంపిడిఒ బి.సుబ్రహ్మణ్యం తెలిపారు. మండలంలోని తలమంచిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక సచివాలయంలో గ్రామానికి అందిన సంక్షేమ పథకాల బోర్డును శుక్రవారం ఆవిష్కరించారు. ఎంపిపి గాలి జ్యోతి మాట్లాడుతూ నేరుగా పేదలకు నగదు అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ యాటగిరి భాస్కర్, నాయకులు ఏగూరు సురేష్, ఆత్మకూరు వెంకట సతీష్, బైనా నాగరాజు, గాలి సునీల్, పంచాయతీ కార్యదర్శి సురేష్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలం వరిగొండలో శుక్రవారం "వై ఏపీ నీడ్స్ జగన్" కార్యక్రమం జరిగింది. ఎంపీడీఓ ప్రత్యూష, ఈఓపిఆర్డి పర్యవేక్షణలో నిర్వహించారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్ రెడ్డి, మండల అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్, నాయకులు గూడూరు విష్ణుమోహన్ రెడ్డి, కామిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయాల ఇంచార్జ్ తలమంచి సురేంద్ర బాబు, ఇఓపిఆర్డి నారాయణ రెడ్డి తదితరులున్నారు.

కోఆర్డినేటర్గా వెలుగోటి మధు



ప్రజాశక్తి-కలిగిరి

జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి ఎం.సుస్మితారెడ్డి మండల విస్తరణాధికారి వెలుగోటి మధును కలిగిరి మండల కోఆర్డినేటర్గా ఎంపిక చేస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా డిసెంబర్ 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు 15 రోజులు పాటు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు ప్రతి గ్రామ పంచాయతీలో తప్పనిసరిగా నిర్వహించాలని, అందుకు సంబంధించి మండల స్థాయిలో ఒక ప్రత్యేక సెల్ కూడా ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీల్లో ఎటువంటి పారిశుధ్యం సంబంధించిన సమస్యలు ఉత్పన్నం అయితే మండలం కాల్ సెంటర్ 9490248444ను సంప్రదించాలన్నారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-కావలి : ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ కె.సుబ్బారావు పర్యవేక్షణలో "వరల్డ్ ఎయిడ్స్ డే దినోత్సవం" సందర్భంగా శుక్రవారం అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "వరల్డ్ ఎయిడ్స్ డే దినోత్సవం" సందర్భంగా ఉమెన్ డాక్టర్స్ వింగ్ - కావలి, రెడ్ క్రాస్ సొసైటీ - కావలి, జన విజ్ఞాన వేదిక -కావలి,టీమ్ సేవియర్స్, శ్రీ చైతన్య శ్రీ కళాశాల వారి సహకారంతో కావలి పట్టణం శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం కూడలి వద్ద నుండి ఆర్డిఒ ఆఫీస్ వరకు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో అగ్రభాగాన డాక్టర్లు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, విద్యార్థులు, రెడ్క్రాస్ వాలంటీర్స్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : మండలంలోని పి.ఆర్.ఆర్ అండ్ వి.ఎస్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్ వ్యాధిపై కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సుజాత అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎ.వి. ప్రసాద్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డాక్టర్ ఎన్.మధు, కళాశాల లైబ్రరీ డాక్టర్ కిరణ్కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైన్స్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని ఓవెల్ మినర్వా స్కూల 8వ తరగతి విద్యార్థులు జంగా అక్షయ్, సాయి లుద్వి ప్రదర్శించిన సైన్సు ప్రాజెక్ట్ జాతీయ స్థాయి సైన్సు పోటీలకు ఎంపికయ్యారు. శుక్రవారం కాలేజీలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను అబినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సురేష్ మాట్లాడుతూ 29, 30వ తేదీల్లో విజయవాడ కె.ఎల్.యూనివర్సిటీలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి 31వ జాతీయ బాలల విజ్ఞాన సమ్మేళనంలో సత్తా చాటి, జాతీయ స్థాయికి ఎంపికయ్యారన్నారు. విద్యార్థులు "సీవేజ్ వాటర్ ప్యూరిఫికేషన్ అండ్ డిస్ ఇన్ఫెక్షన్ బై యూసింగ్ సోలార్ ఎనర్జీ" అనే ప్రాజెక్టును ప్రదర్శించినటుల తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రదర్శించగా 17 ప్రాజెక్టులు జాతీయ స్థాయికి ఎంపిక కాగా, దానిలో జిల్లా నుండి ఓవెల్ మినర్వా స్కూల్ ఎంపికవడం గర్వకారణంగా ఉందన్నారు. స్కూల్ సిఎమ్డి ఆర్.వేణు, సిఇఒ ప్రమీల వేణు, ఇడి బాలు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. గైడ్ టీచర్ ఐ.శివయ్య, స్కూల్ ఇన్ఛార్జి కె.సుకుమార్, జిఎం మహాదేవ్, డిజిఎం వాహబ్, ఎజిఎం జైదేవ్ పాల్గొన్నారు.

జిల్లాస్థాయి షూటింగ్ బాల్ జట్లు ఎంపిక

ప్రజాశక్తి-కావలిరూరల్ : జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 3న ఆదివారం 2 గంటలకు కావలి జెడ్పి పాఠశాల గ్రౌండ్లో జిల్లా షూటింగ్ బాల్ అండర్ -17, -19 బాల బాలికలకు జిల్లా స్థాయి జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చిరంజీవి తెలిపారు. గెలుపొందిన జట్లు 8, 9, 10 తేదీల్లో బాపట్ల జిల్లా మార్టూరులో జరిగే రాష్ట్రస్థాయి టోర్నమెంట్లో పాల్గొంటారని తెలియజేశారు. వివరాల కోసం 9490247854 సిహెచ్ మణికంఠ పిడి పిజి కాలేజ్ కావలి, ఆర్ సురేష్ బాబు పిడి జెడ్పి హైస్కూల్ ఇస్కపల్లి సంప్రదించాలని కోరారు.

చైతన్యం కావాలని బిఎస్పి పిలుపు

ప్రజాశక్తి-ఉదయగిరి : 20శాతం ఉన్న అగ్రవర్ణాలు శాసించడంపై ఎస్సి ఎస్టి బిసి మైనార్టీలలో రాజకీయ చైతన్య రావాలని బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు బక్కా పరంజ్యోతి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్అండ్బి భవనంలో బిఎస్పి నియోజకవర్గ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బక్కా పరంజ్యోతి మాట్లాడుతూ 100శాతం ఓట్లలో 80 శాతం సామాజిక వర్గమైన ఎస్సి ఎస్టి అణగారిన వర్గాల కులాల వారివని 20 శాతం ఉన్న అగ్రవర్ణాలు పాలించడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో జిల్లా నియోజకవర్గ బిఎస్పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు, రేపు ఓటర్ల నమోదు

ప్రజాశక్తి-నెల్లూరు : 2, 3 తేదీలలో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం రెండ్రోజులు చేపడుతున్నామన్నారు.

సమాధులను తొలగించొద్దు..

ప్రజాశక్తి-ఉదయగిరి : పూర్వీకుల జ్ఞాపకాలైన సమాధులను పవిత్రంగా భావించే వాటిని జాతీయ రహదారి నిర్మాణం నెపంతో తొలగించడం బాధాకరమని మేకపాటి రాజగోపాల్ రెడ్డికి క్రైస్తవులు శుక్రవారం విన్నవించారు. శుక్రవారం బ్రాహ్మణపల్లి ఆయన స్వగృహంలో మాజీ ఎంపిటిసి అక్కినేని ప్రవీణ అశోక్ కుమార్ చర్చి సంఘ సభ్యులు కలిసి తమ సమస్యను విన్నవించారు. ఈ సందర్భంగా ఉదయగిరిలో ఫంక్షన్ హాల్లో జరుగుతున్న జగనన్న శాశ్వత భూహక్కు పట్టాల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన ఆయనను సంఘ సభ్యులు శ్మశాన వాటిక సమస్యను పరిష్కరించాలని కోరారు. స్పందించిన మేకపాటి జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో ఉదయగిరి మాజీ జెడ్పిటిసి అశోక్, బిఎంసిబి చర్చ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నల్లిపోగు ప్రసాద్ పాల్గొన్నారు.

వంట పాత్రలు పంపిణీ

ప్రజాశక్తి-కోవూరు : రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జగనన్న గోరుముద్ద పథకం కింద మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన వంట పాత్రలను ఎంఇఒ-12 చెంచులక్ష్మమ్మ శుక్రవారం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఏజెన్సీలకు నాణ్యత కలిగి ఈ వంట పాత్రలను పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, సిఆర్పి ఉషా, తదితరులున్నారు.